# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక


## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 3 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | గురువారం | నవంబర్ | 14-11-2024 | వెల : .రూ. 5.00




## 21, 22 తేదీల్లో రాష్ట్రపతి పర్యటన


### అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

హైదరాబాద్,
ఈ నెల 21, 22 తేదీల్లో రెండు రోజులపాటు నగరంలో భారత రాష్ట్రపతి ముర్ము పర్యటించనున్న నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, శాంతికుమారి ఉన్నతాధికారుల తో సమావేశమయ్యారు.

-మిగతా 2 లో

### అత్యంత శక్తిమంతులైన ముఖ్యమంత్రులలో

# చంద్రబాబు నంబర్ వన్



- చంద్రబాబు తర్వాత నితీశ్‌కుమార్, యోగి ఆదిత్యనాథ్, ఎంకే స్టాలిన్, మమత బెనర్జీ
- అత్యంత శక్తిమంతులైన టాప్ టెన్ నేతల్లో చంద్రబాబుకు ఐదో స్థానం
- మొదటి 4 ర్యాంకుల్లో ప్రధాని మోదీ, మోహన్ భాగవత్, అమిత్ షా, రాహుల్ గాంధీ
- ప్రస్తుతం భారతీయ రాజకీయాల్లో కీలక నేతగా మారారని ప్రశంస

హైదరాబాద్,నవంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)
ఏపీ సీఎం చంద్రబాబును అత్యంత శక్తిమంతుడైన ముఖ్యమంత్రిగా జాతీయ మీడియా సంస్థ 'ఇండియాటుడే' తెలిపింది. అలాగే దేశవ్యాప్తంగా శక్తిమంతులైన టాప్ టెన్ నేతల్లో చంద్రబాబు ఐదో స్థానంలో ఉన్నట్లు పేర్కొంది. ఆయనకు ముందు తొలి నాలుగు స్థానాల్లో ప్రధాని మోదీ, ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భాగవత్, కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా, కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష

-మిగతా 2 లో



## కుంచించుకుపోయిన బతుకమ్మకుంట

### -వ్యర్థాలతో నింపి ఆక్రమించినట్లు గుర్తింపు

### -కూల్చివేతలు ఉండవన్న హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్,
నగరంలోని బతుమ్మకుంట కుంచించుకుపోయింది. వ్యర్థాలతో నింపి ఆక్రమించినట్లు గుర్తించారు. అయితే ఇక్కడి నిర్మానాల జోలికి వెళ్లరాదని హైడ్రా నిర్ణయించింది. అంబర్‌పేటలోని బతుకమ్మ కుంటను హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. దాని పునరుద్ధరణపై స్థానికులతో

-మిగతా 2 లో





# దేశంలో ఇక బుల్డోజర్ న్యాయం చెల్లదు

**ఈ చర్య పూర్తిగా చట్ట విరుద్ధం**

- జడ్జిలా వ్యవహరించే అధికారం లేదు
- ఇది రాజ్యాంగ ఉల్లంఘన కిందకే వస్తుంది
- నిందితులు అయినంత మాత్రాన ఇళ్లు కూల్చేస్తారా
- రాష్ట్రాల బుల్డోజర్ న్యాయంపై సుప్రీం ఆగ్రహం
- చర్యలు తీసుకునే అధికారులపై పెనాల్టీ
- ఆక్రమణదారులకు తీర్పు వర్తించదు
- సుప్రీం ధర్మాసనం కీలక తీర్పు...

నవంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్) న్యూఢిల్లీ,
బుల్డోజర్ల న్యాయంపై సుప్రీంకోర్టు బుధవారం కీలక వ్యాఖ్యలు చేసింది. ఎగ్జిక్యూటివ్ అధికారులు న్యాయ పక్రియను తమ చేతుల్లోకి తీసుకోవడం సరికాదని సుప్రీంకోర్టు తెలిపింది. నిందితులను దోషిగా చిత్రీకరించలేమని, దాని ఆధారంగా వాళ్ల ప్రాపర్టీలను నాశనం చేయడం సరికాదని అత్యున్నత న్యాయస్థానం తెలిపింది. కేవలం నిందితులో లేక దోషులో అయినంతమాత్రానా, వాళ్ల ఇండ్లను కూల్చడం రాజ్యాంగవ్యతిరేకమే అవుతుందని సుప్రీంకోర్టు చెప్పింది. వివిధ నేరాల్లో నిందితులుగా ఉన్న వారి

-మిగతా 2 లో



## ఇక ప్రాంతీయ భాషల్లోనూ వైద్యవిద్య

- దేశీయంగా మరో 75వేల మెడికల్ సీట్ల పెంపు
- పేదలకు ఆరోగ్యం చేరువ చేయాలన్న లక్ష్యం
- దర్భంగా ఎయిమ్స్ శంకుస్థాపనలో ప్రధాని మోడీ

నవంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)పాట్నా,
త్వరలోనే హిందీ సహా పలు భారతీయ భాషల్లో వైద్య విద్య అందుబాటు లోకి వస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఇందుకోసం ప్రయత్నాలు ప్రారంభించామని అన్నారు. దేశీయ భాషల్లో వైద్యవిద్య వల్ల సామాన్యులుకు అందుబాటులోకి రావడమే గాకుండా, వైద్య సేవల్లో నాణ్యత

-మిగతా 2 లో



## మణిపూర్‌లో చల్లారని హింస

### మరోమారు కర్ఫ్యూ విధించిన అధికారులు

ఇంఫాల్
మణిపూర్‌లో మళ్లీ హింస చెలరేగడం ఆందోళన కలిగించే అంశం. గత ఏడాదిగా మణిపూర్ ఆందోళనలు కొలిక్కి రావడం లేదు. ఈ క్రమంలో తాజా ఘటనల నేపథ్యంలో పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించినట్లు అధికారులు తెలిపారు. సున్నితమైన ప్రాంతాల్లో

-మిగతా 2 లో




## ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ధాన్యం దళారులపాలు

- వారం రోజులుగా కొనుగోళు కేంద్రాల వద్దనే ధాన్యం
- బోనస్ మాట దేవుడెరుగు.. కొనే నాథుడే లేడు
- మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, నవంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)
క్వింటాల్‌కు రూ. 500 ఇస్తానన్న సీఎం రేవంత్ బోనస్ మాట దేవుడెరుగు.. కనీసం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేసే నాథుడే లేడని మాజీ మంత్రి హరీశ్‌రావు

-మిగతా 2 లో

## వికారాబాద్ ఘటనపై ప్రభుత్వం సీరియస్



- కుట్రలు చేసిన బిఆర్ఎస్‌ను వదిలేది లేదు
- ఎవరున్నా కఠినంగా శిక్షించి తీరుతాం
- దాడులతో రాష్ట్రాన్ని అప్రతిష్ట చేసే యత్నం
- దాడిని కెసిఆర్ ఎందుకు ఖండించడం లేదు
- దాడులు చేస్తే మిన్నకుంటామనుకుంటే మూర్ఖత్వమే
- రాష్ట్రంలో పరిశ్రమలు రావడం బిఆర్ఎస్‌కు ఇష్టం లేదు
- గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పరిశ్రమాలు రావాల్సిందే
- వేర్వేరుగా ఘాటుగా హెచ్చరించిన భట్టి,కోమటిరెడ్డి, పొంగులేటి

హైదరాబాద్,నవంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)
వికారాబాద్ ఘటనపై ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సహా పలువురిని అరెస్ట్ చేయగా, పట్నంకు 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ క్రమంలో లగచర్ల గ్రామంలో జరిగిన ఘటనపై దర్యాప్తు వేగవంతం చేసింది. బిఆర్ఎస్‌ను వదిలిపెట్టే ప్రసక్తి లేదని మంత్రులు హెచ్చరించారు. ఇప్పటికే ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు ఘాటు హెచ్చరికలు చేశారు.

-మిగతా 2 లో

# దేశంలో ఇక బుల్డోజర్ న్యాయం చెల్లదు

(మొదటి తరువాయి)

ఇండ్లను అక్రమంగా కూల్చుతున్నారని వేసిన పిటీషన్‌పై సుప్రీంకోర్టు న్యాయవిచారణ చేపట్టింది. జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసుల్లో తీర్పును ఇచ్చింది. నిందితుల ఇండ్లను కూల్చడం రాజ్యాంగ వ్యతిరేకం అని, అలాంటి చర్యలకు పాల్పడిన అధికారులపై పెనాల్టీ వేయాలని కోర్టు సూచించింది. నిందితులు, దోషులకు కొన్ని హక్కులు ఉంటాయని కోర్టు చెప్పింది. ఈ క్రమంలో బుల్డోజర్ల న్యాయంపై దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలను జారీ చేసింది. రాత్రికి రాత్రే మహిళలు, చిన్నారులను వీధుల్లో చూడడం సంతోషకరమైన అంశం కాదు అని కోర్టు వెల్లడించింది. ఇండ్లను, అక్రమ ప్రాపర్టీలను ధ్వంసం చేసే పక్రియను వీడియో తీయాలని సుప్రీంకోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది. ప్రజాభూమిలో అక్రమ నిర్మాణం చేపడితే తమ ఆదేశాలు ఆ కేసుల్లో అమల్లోకి రావు అని కోర్టు తెలిపింది. వివిధ కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల ఆస్తులను బుల్డోజర్లతో కూల్చివేయడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లపై బుధవారం సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. అధికారులు ఒక వ్యక్తి దోషి అని తేల్చి చెప్పలేరని, జడ్జిలా వ్యవహరించి నిందితుల స్థిరాస్తులను కూల్చివేయడం తగదని స్పష్టం చేసింది. రాష్ట్రాలు, ఆయా ప్రభుత్వాల అధికారులు మితిమీరి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తే ధిక్కార చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ధర్మాసనం హెచ్చరించింది. కూల్చివేత ప్రక్రియలో నిబంధనలను ఉల్లంఘించినట్లు తేలితే, ఆ ఆస్తి పునరుద్ధరణకు సంబంధించిన పరిహారాన్ని అధికారుల జీతం నుంచి వసూలు చేయాలని కోర్టు స్పష్టం చేసింది.'కార్యనిర్వాహక అధికారి ఒక వ్యక్తిని దోషిగా ప్రకటించలేరు. ఆ అధికారి న్యాయమూర్తిగా మారి, నిందితుల ఆస్తులను కూల్చివేయాలని నిర్ణయం తీసుకోలేరు. ఏకపక్ష చర్యల నుంచి పౌర హక్కులకు రాజ్యాంగం రక్షణ కల్పిస్తుంది. ఒక సామాన్య పౌరుడి ఇంటి నిర్మాణంలో అతడి ఎన్నో ఏళ్ల శ్రమ, కలలు కలగలిసి ఉంటాయి. దానిలో వారి భవిష్యత్తు, భద్రత ఇమిడి ఉంటుంది. ఆ ఇంట్లో ఒక్కరే నిందితుడు అయినప్పుడు.. అందులో నివసించే మిగతా వ్యక్తులకు ఆశ్రయం లేకుండా ఎలా చేస్తారు..?అలాగే అక్రమకట్టడాల తొలగింపు కోసం ఇంటి యజమానికి 15 రోజుల గడువు ఇవ్వాలి. అంతేగాకుండా మూడు నెలల్లో మున్సిపల్ అధికారులు ఒక డిజిటల్ పోర్టల్‌ను సిద్ధం చేయాలి. ఇప్పటివరకు ఇచ్చిన షోకాజ్ నోటీసులు, అక్రమ నిర్మాణాలపై తుది ఉత్తర్వులకు సంబంధించిన వివరాలు అందులో పొందుపరచాలని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. అయితే, రహదారులు, ఫుట్‌పాత్‌ల మీద, రైలు మార్గాలు, జలాశయాలు, ప్రభుత్వ స్థలాల పరిధిలో నిర్మించిన అక్రమ కట్టడాలకు తమ ఆదేశాలు వర్తించవంటూ మినహాయింపు నిచ్చింది. కాగా ఈ విషయంపై సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ గతంలో కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ చర్యల ద్వారా పౌరుల గొంతు నొక్కడం సరైనది కాదని.. చట్టబద్ధమైన పాలన జరుగుతున్న సమాజంలో బుల్డోజర్ న్యాయం ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నారు. ప్రజల నివాసాల రక్షణ, భద్రత వారి ప్రాథమిక హక్కుల కిందకు వస్తాయని.. వాటిని కూల్చివేసే అధికారం ప్రభుత్వాలకు ఉండదని ఆయన పేర్కొన్నారు. దీనికి అనుమతిచ్చిన అధికారులపైనా చర్యలు తీసుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా కొద్దికాలంగా 'బుల్డోజర్' చర్యలు హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. ఇది రాజకీయాల్లో కీలక అంశమైంది. బుల్డోజర్ న్యాయం పేరుతో పలు రాష్ట్రాలు ఈ అస్త్రాన్ని ప్రయోగి స్తున్నాయి. యూపీలో తొలుత మొదలైన ఈ ధోరణి.. ఆ తర్వాత ఇతర రాష్ట్రాలకూ పాకింది. దేశవ్యాప్తంగా ఇటీవల కాలంలో వివిధ రాష్ట్రాలు నిందితుల ఇళ్లు, ప్రైవేటు ఆస్తులపైకి బుల్డోజర్లను పంపించడాన్ని ఇప్పటికే పలు మార్లు సుప్రీం కోర్టు తప్పుబట్టింది. నిందితుల ఆస్తులపైకి బుల్డోజర్లను పంపించడం సరికాదని స్పష్టం చేస్తూ, అక్రమంగా ఒక్క కట్టడాన్ని ధ్వంసం చేసినా రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడినట్లేనని౦ది.

# ఇక ప్రాంతీయ భాషల్లోనూ వైద్యవిద్య

(మొదటి తరువాయి)

పెరుగుతుందని అన్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా లక్ష మెడికల్ సీట్లను జోడించామని.. రాబోయే ఐదేళ్లలో మరో 75 వేల మెడికల్ సీట్లు అందుబాటులోకి తీసుకొస్తామని వైద్య విద్యార్థులకు ప్రధాని హామీ ఇచ్చారు. దేశంలో 1.5 లక్షలకు పైగా ఉన్న 'ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు' బడుగు బలహీనవర్గాలకు మెరుగైన సేవలందిస్తున్నాయని తెలిపారు. దేశంలో దాదాపు నాలుగు కోట్ల మంది ప్రజలు దీని ద్వారా ప్రయోజనం పొందుతున్నారన్నారు. దర్భంగా చేరుకున్న ప్రధాని నరేంద్ర మోదీ అక్కడ పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ప్రధాని మోదీ ఎయిమ్స్ దర్భంగాను ప్రారంభించారు. 1260 కోట్ల రూపాయలతో భాగల్‌పూర్ ఎయిమ్స్‌కు శంకుస్థాపన చేశారు. ఆరోగ్య రంగంలో ప్రధానంగా ఐదు అంశాలపై మా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నిరుపేదలకు మంచి ఆరోగ్య సౌకర్యాలు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం అని ప్రధాన మంత్రి అన్నారు. దర్భంగా ఎయిమ్స్ బీహార్ ఆరోగ్య రంగంలో భారీ మార్పు తీసుకువస్తుందని ఆయన అన్నారు.దేశప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించడం, వారి జీవితాలను సులభతరం చేయడం మా ప్రధాన కర్తవ్యమని ప్రధాని మోదీ అన్నారు. దర్భంగా ఎయిమ్స్ నిర్మాణంతో మిథిలా, కోసి, తిర్హుట్ ప్రాంతాలతో పాటు, పశ్చిమ బెంగాల్, అనేక పరిసర ప్రాంతాల ప్రజలకు ఆరోగ్య సౌకర్యాలు ఉంటాయి. పొరుగు దేశం నేపాల్ నుండి వచ్చే రోగులు కూడా ఈ ఆసుపత్రిలో చికిత్స పొందగలరు.దేశంలో ఆరోగ్యానికి సంబంధించి మా ప్రభుత్వం సమగ్ర దృక్పథంతో పనిచేస్తోందని ప్రధాని మోదీ అన్నారు. మా మొదటి దృష్టి వ్యాధి నివారణపై ఉంది. వ్యాధిని సక్రమంగా నిర్ధారించడంపై రెండో దృష్టి, ప్రజలకు ఉచితంగా, చౌకగా వైద్యం అందించడం, వారికి తక్కువ ధరకే మందులు అందజేయడం, వైద్యుల కొరతను అధిగమించడం, చిన్న పట్టణాల్లోనూ అత్యుత్తమ వైద్య సదుపాయాలు కల్పించడం నాల్గవ దృష్టి. దేశంలో ఐదవ దృష్టి ఆరోగ్య సేవల్లో సాంకేతికతను విస్తరించడం ముఖ్యమని అన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం దేశంలోని పేదల జీవితాల్లో పెనుమార్పు తెస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ఈ పథకం కింద దేశంలో దాదాపు నాలుగు కోట్ల మంది చికిత్స పొందారు. ఆయుష్మాన్ భారత్ పథకం లేకుంటే వీరిలో ఎక్కువ మంది ఆసుపత్రిలో చేరి ఉండేవారు కాదు. ఆయుష్మాన్ యోజన ద్వారా కోట్ల కుటుంబాలు దాదాపు రూ.1.25 లక్షల కోట్లు ఆదా చేశాయని అన్నారు. బిహార్ లోని దర్భంగాలో నిర్వహించిన సభలో ప్రధాని ప్రసంగించారు. దేశవ్యాప్తంగా ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా దర్భంగాలో ఎయిమ్స్‌కు ప్రధాని శంకుస్థాపన చేసి, రూ.12,100 కోట్ల విలువైన ప్రాజెక్టులను ఆవిష్కరించారు. బిహార్‌లో నీతీశ్ కుమార్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రధాని ఈ సందర్భంగా కొనియాడారు. ఆటవిక రాజ్యంగా ఉన్న రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు కేవలం తప్పుడు వాగ్దానాలు మాత్రమే చేశాయని.. కానీ రాష్ట్రంలో నీతీశ్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పరిస్థితి మెరుగుపడిందని పేర్కొన్నారు. ముందు ముందు రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# అత్యంత శక్తిమంతులైన ముఖ్యమంత్రులలో చంద్రబాబు నంబర్ వన్


(మొదటి తరువాయి)

నేత రాహుల్‌గాంధీ ఉన్నారు.. ఇక అత్యంత శక్తిమంతులైన సీఎంలలో చంద్రబాబు తర్వాత బిహార్, యూపీ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రులు నితీశ్‌కుమార్, యోగి ఆదిత్యనాథ్, ఎంకే స్టాలిన్, మమతా బెనర్జీ, సమాజ్‌వాదీ అధ్యక్షుడు, యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ ఉన్నారు. జైలుకెళ్లడం ద్వారా రాజకీయంగా అనిశ్చిత పరిస్థితి నుంచి ఫీనిక్స్ పక్షిలా పునర్జన్మ ఎత్తి.. అధికారం చేజిక్కించుకున్నారని 'ఇండియా టుడే' కథనం అభివర్ణించింది. హాలీవుడ్ థ్రిల్లర్ సినిమాల్లో మాత్రమే ఇలాంటి చరిత్రాత్మక పునరాగమనాలు చూస్తామని, అయితే చంద్రబాబు వాస్తవంగా చేసి చూపించారని ప్రశంసించింది. ప్రస్తుతం భారతీయ రాజకీయాల్లో కీలక నేతగా మారారని పేర్కొంది. అలాగే జనసేన, బీజేపీతో కూటమిగా ఏర్పడి టీడీపీని పతనావస్థ నుంచి విజయతీరానికి చేర్చారని మంగళవారం నాటి తన ప్రత్యేక కథనంలో చంద్రబాబుకు 'ఇండియా టుడే' కితాబిచ్చింది. ఇవాళ చంద్రబాబు భారత్‌లోనే అత్యంత సీనియర్ సీఎం అని తెలిపింది. "ప్రస్తుతం కేంద్రంలో చంద్రబాబు చక్రం తిప్పుతున్నారు. లోక్‌సభలో టీడీపీకి ఉన్న 16 మంది ఎంపీలను మినహాయిస్తే కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి సంకటం తప్పదు. అందుకే పాలక ఎన్‌డీఏలో ఆయన కీలకం అయ్యారు. నాలుగోసారి సీఎం అయిన చంద్రబాబు.. తన చిరకాల స్వప్నమైన స్వర్ణాంధ్ర సాధన, రాజధాని అమరావతి నిర్మాణం లక్ష్యాలను చాలా ఈజీగా చేరుకునే అవకాశం ఉంది. ఇటీవల విజన్–2047 డాక్యుమెంట్ ఆవిష్కరించారు. 15 శాతం వృద్ధి రేటుతో 2047 కల్లా ఆంధ్ర ఎకానమీని 2.4 ట్రిలియన్ డాలర్లకు, తలసరి ఆదాయాన్ని 43 వేల డాలర్లకు తీసుకెళ్లడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రజల భాగస్వామ్యం ఉండే వ్యూహాన్ని అభివృద్ధి చేసే విజన్ కావాలని ఆయన ఎప్పుడూ అంటుంటారు. ఇక కార్పొరేట్లతో స్నేహభావంతో మెలిగే చంద్రబాబు.. ఉమ్మడి రాష్ట్రానికి రెండోసారి ముఖ్యమంత్రి అయిన సందర్భంలో ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) ఏర్పాటుకు చొరవ చూపించారు" అని 'ఇండియా టుడే' తన కథనంలో రాసుకొచ్చింది.

# కుంచించుకుపోయిన బతుకమ్మకుంట

(మొదటి తరువాయి)

మాట్లాడారు. నిర్మాణ వ్యర్థాలు పోసి ఆక్రమించడంతో 16 ఎకరాలు ఉన్న బతుకమ్మ కుంట 5.15 ఎకరాలకు కుచించుకుపోయిందని, స్థానికుల విజ్ఞప్తితో చెరువు పునరుద్ధరణ పనులు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. నివాసాలు, నిర్మాణాల జోలికి హైడ్రా వెళ్లదంటూ స్థానికులకు రంగనాథ్ భరోసానిచ్చారు. హైడ్రా కమిషనర్ రాకతో బతుకమ్మ కుంట పరిసరాల్లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసు భద్రత మధ్య రంగనాథ్ బతుకమ్మ కుంటను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.



'బతుకమ్మ కుంటలో కూల్చివేతలు ఉండవు. కుంటను పునరుద్ధరిస్తాం. కూల్చివేతల చేపడతామనే అపోహ స్థానికుల్లో ఉంది. దాన్ని తొలగించేందుకే బతుకమ్మకుంటకు వచ్చాను. ప్రస్తుతమున్న ఐదు ఎకరాల విస్తీర్ణంలోనే పునరుద్ధరణ చేస్తాం. చెరువులోకి వరద నీరు వచ్చే మార్గాలపై అధికారులతో చర్చిస్తాం. హైడ్రాకు నోటీసులు ఇచ్చే అధికారం ఉంది. ఆక్రమణదారులకు హైడ్రా నోటీసులు వెళ్తానే ఉంటాయని రంగనాథ్ తెలిపారు.

# 21, 22 తేదీల్లో రాష్ట్రపతి పర్యటన

(మొదటి తరువాయి)

కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించేందుకు మాన్యువల్ ప్రకారం తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. బ్లూ బుక్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను ఆమె ఆదేశించారు. పోలీసు శాఖ తగిన భద్రతా ఏర్పాట్లు, సరైన ట్రాఫిక్, బందోబస్తు ప్రణాళికను రూపొందించాలని అన్నారు. అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో పాటు అన్ని వేదికల వద్ద తగిన అగ్నిమాపక ఏర్పాట్లు, ÷ర్ టెండర్లను ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. వైద్యారోగ్యశాఖ సహాయక సిబ్బందితోపాటు అర్హులైన వైద్యుల సేవలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రాష్ట్రపతి బస చేసే ప్రదేశం పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఓంజఆ శాఖను ఆదేశించారు. అన్ని వేదికల వద్ద అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖ ను ఆదేశించారు. డీజీపీ జితేందర్, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా, ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, డీజీ అగ్నిమాపక శాఖ డీజీ నాగిరెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ బీ వెంకటేశం, ప్రొటోకాల్ డైరెక్టర్ వెంకట్‌రావు, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హరీశ్, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# మణిపూర్‌లో చల్లారని హింస

(మొదటి తరువాయి)

పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారని, భద్రతా అధికారులు తెలిపారు. మణిపూర్‌లోని జిరిబామ్ జిల్లాలో భద్రతా బలగాలు జరిపిన ఎదురు కాల్పుల్లో 11 మంది సాయుధ గ్రూపు సభ్యులు మరణించిన సంగతి తెలిసిందే. ఈ ఘటన తర్వాత, ఇంఫాల్‌లోయలో పలు ప్రాంతాల్లో హింసాకాండ చెలరేగిందని, ఇరు వర్గాలకు చెందిన సాయుధ సమూహాలు ఎదురు కాల్పులకు పాల్పడ్డాయని పోలీసులు తెలిపారు. సోమవారం సాయంత్రం ఇంఫాల్ పశ్చిమ, ఇంఫాల్ తూర్పు జిల్లాల్లో వివిధ గ్రామాల నుండి హింసాత్మక ఘర్షణలు నమోదయ్యాయని పేర్కొన్నారు. దీంతో ఈ ప్రాంతంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిషేధాజ్ఞలు విధించినట్లు జిల్లా యంత్రాంగం తెలిపింది. అదే సమయంలో తప్పిపోయిన వ్యక్తుల జాడ కోసం ఆపరేషన్ ప్రారంభించినట్లు పేర్కొంది. ఎన్‌కౌంటర్‌లో మరణించినవారంతా కుకీ తెగకు చెందినవారని స్థానిక మీడియా వెల్లడించింది. కుకీల హత్యకు నిరసనగా కొండిప్రాంతాల్లోని ఆ తెగ మెజారిటీగా ఉండే ప్రాంతాల్లో మంగళవారం ఉదయం 5.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు బంద్‌కు పిలుపునిచ్చింది.

# ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ధాన్యం దళారులపాలు

(మొదటి తరువాయి)

అన్నారు. హైదరాబాద్ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం వల్ల ధాన్యం దళారుల పాలైందని హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని హరీశ్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. గతేడాది నల్గొండ జిల్లాలో నాలుగు లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగితే ఈ సంవత్సరం కృష్ణా నదిలో పుష్కలంగా నీళ్లు రావడం వల్ల ఐదున్నర లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగింది. సాగు పెరిగిన కారణంగా నల్గొండ జిల్లాలో ఏడున్నర మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ప్రభుత్వం అంచనా వేసింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల మూడు లక్షల మెట్రిక్ టన్నులు కూడా కొనుగోలు చేసే పరిస్థితి నల్గొండ జిల్లాలో లేదు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ధాన్యం దళారుల పాలయిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. సకాలంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేక, గన్నీ బస్తాలు అందించలేక రైతులను ఇబ్బంది పెడుతున్నారు. రైతులు రూ .1800లకు క్వింటాల్ చొప్పున దళారులకు అమ్ముకునే పరిస్థితి ఏర్పడింది. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ ఇస్తున్నామని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నేను అడుగుతున్నాను ఎన్నికల ముందు బాండ్ పేపర్ రాసి రైతులకు 500 బోనస్, 15000 రైతుబంధు ఇస్తానని చెప్పి మాట తప్పవా లేదా? రైతుల వద్ద లోడ్ ఎత్తమంటే మహారాష్ట్రకు నోట్లో కట్టల లోడ్ ఎత్తుతున్నాడు ముఖ్యమంత్రి. నల్గొండ జిల్లాలో 9,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తే, రూ. 200 కోట్లు రైతులకు చెల్లించాల్సి ఉంటే అందులో రూ. 50 కోట్లు మాత్రమే చెల్లించారు. రైతులకు సకాలంలో డబ్బులు అందించే పరిస్థితిలో ప్రభుత్వం లేదని హరీశ్‌రావు తెలిపారు. వడ్లకు మద్దతుధర వస్తలేదని రైతులు మిర్యాలగూడలో రాస్తారోకో చేసిన పరిస్థితి. కొన్న వడ్లకు కూడా విపరీతంగా తరుగు పెట్టి రైతులను తీవ్ర ఇబ్బంది పెడుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. నిన్న జగిత్యాల జిల్లా పర్యటనలో అక్కడి రైతులని అడిగితే ఒక కిలో సన్నవడ్లు కూడా కొనలేదని చెప్పారు. ఇప్పటివరకు నల్గొండ జిల్లాలో కూడా ఒక కిలో సన్న వడ్లను కొనలేదు. సన్న వడ్లను కొనే వ్యవస్థ ఏర్పాటు చేయడంలో ప్రభుత్వ విఫలమైందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

# వికారాబాద్ ఘటనపై ప్రభుత్వం సీరియస్

(మొదటి తరువాయి)

తాజాగా డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి, పొంగులేటిలు ఘాటుగా స్పందించారు. వేర్వేరుగా మాట్లాడుతూ బిఆర్ఎస్ కుట్రలను ఛేదిస్తామని అన్నారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడి చేయించింది బీఆర్ఎస్సేనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. దాడులతో రాష్ట్రాన్ని ఏం చేద్దామనుకుంటున్నారని ప్రశ్నించారు. కలెక్టర్‌పై దాడిని బీఆర్ఎస్ ఎందుకు ఖండించలేదని, పదేండ్లుగా సీఎంగా పనిచేసిన కేసీఆర్ దీనిపై మాట్లాడరేంటని భట్టి నిలదీశారు. రాష్ట్రంలో పరిశ్రమలు రావడం బీఆర్ఎస్‌కు ఇష్టం లేదని చెప్పారు. దాడి చేస్తే ఊరుకుంటామని అనుకుంటే మూర్ఖత్వమే అని అన్నారు. ఎవ్వరున్నా కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా వ్యవహరించడం లేదని, అమాయకులైన ప్రజలను రెచ్చగొట్టి దాడి చేయించారని డిప్యూటీ సీఎం భట్టి ఆరోపించారు. భూమి కోల్పోతున్న రైతుల బాధ తమకు తెలుసని, భూమి కోల్పోయే వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇస్తున్నామని భట్టి చెప్పారు. పారిశ్రామిక అభివృద్ధితోనే రూరల్ ఏరియా అభివృద్ధి చెందుతుందని వివరించారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలను అందరూ ఆదర్శంగా తీసుకోవాలి

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
-షాద్ నగర్ యాదవ మహాసభ నేత నడికుడ రఘునాథ్ యాదవ్ రూ.1లక్షా 11వేల విరాళం
-కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చెల్లా శ్రీకాంత్ రెడ్డి 1 లక్ష రూపాయల విరాళం



షాద్ నగర్ నవంబర్ 13, (నీలగిరి ఎక్స్ ప్రెస్): షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణం అందరికీ ఆదర్శం కావాలని, ప్రతిచోట విద్యకు పెద్దపీట వేస్తూ పౌరులు ముందుకు సాగాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కలుసుకున్న పట్టణ యాదవ మహాసభ నేత నడికుడ రఘునాథ్ యాదవ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి తదితరులు నూతనభవ నిర్మాణం కోసం తమ వంతు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ కు షాద్ నగర్ యాదవ మహాసభ నేత నడికుడ రఘునాథ్ యాదవ్ రూ.1లక్షా 11వేలు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి 1 లక్ష రూపాయల చెక్కులు విరాళం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. కళాశాల భవనం కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆర్థిక సహకారం అందించడం గొప్ప విషయం అని స్థానిక నేతలు నడికుడ రఘునాథ్ యాదవ్ చల్లా శ్రీకాంత్ రెడ్డి తమ వంతు సాయాన్ని అందించడం సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రాంత పేద విద్యార్థుల నాణ్యమైన విద్యకు కృషి చేస్తున్న తరుణంలో ఎంతోమంది దాతలు ముందుకు రావడం సంతోషకరంగా ఉందన్నారు. భావితరాలకు ఈ సాయం మంచి ఉదాహరణ కావాలని అన్నారు. భావితరాలు నాణ్యమైన విద్యను అభ్యసించేలా సకల సదుపాయాలను కల్పించడానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు చెప్పారు. భగవంతుడు ఇచ్చిన మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా ప్రతి ఒక్కరు సమాజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రఘునాథ్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డిలు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే తీసుకున్న గొప్ప నిర్ణయం ప్రజలకు శిరోధార్యం అని అందుకే ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా భవన నిర్మాణానికి ముందుకు కదిలి వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదయ్య యాదవ్, బక్కన్న యాదవ్, దంగు శ్రీనివాస్ యాదవ్, గున్న భీమయ్య యాదవ్, మహమ్మద్ అలీ ఖాన్ బాబార్, రఘు నాయక్, చెంది తిరుపతిరెడ్డి, చల్లా శ్రీకాంత్ రెడ్డి, గోదా మాధవులు, రంగయ్య తదితరులు పాల్గొన్నారు..

# ఎంపీ డీకే అరుణను అడ్డుకోవడం బాధాకరం


-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



మహబూబ్ నగర్ 13- నవంబర్ (నీలగిరి) ఎంపీ స్వంత నియోజకవర్గం లో రైతులను పరామర్శించడానికి వెళ్తున్న మహబూబ్ నగర్ ఎంపీ అరుణమ్మని మన్నెగూడలో పోలీసులు అడ్డుకోవడం చాలా బాధాకరం, సిగ్గుచేటని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఖండించారు. షాద్ నగర్ పట్టణం లోని విష్ణువర్ధన్ రెడ్డి స్వగృహంలో జరిగి సమావేశంలో విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల తో ఎన్నిక కాబటిన పార్లమెంట్ సభ్యురాలు అరుణమ్మ వారి పార్లమెంట్ లో ఎక్కడికైనా వెళ్లే హక్కు ఉందని ముఖ్యమంత్రి తెలియదా అని అన్నారు. అదే నియోజకవర్గం లో ముఖ్యమంత్రి సోదరుడు వెళ్తుంటే లేని అడ్డంకులు మా ఎంపీ అరుణమ్మను ఎందుకు అని అన్నారు. అరుణమ్మను అడ్డుకోవడం మేము తీవ్రంగా కండిస్తున్నాం అరుణమ్మకు సంఘీబావంగా లక్షలాది మంది రైతులు, కార్యకర్తలు ఉన్నారని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని విష్ణువర్ధన్ రెడ్డి హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, మోహన్ సింగ్, చేగు సుధాకర్, అత్తాపూర్ మహేందర్ రెడ్డి, అనేమోని కృష్ణ తదితరులు ఉన్నారు..

# తెలంగాణలో నన్ను ఆపే మగాడు ఇంకా పుట్టలేదు

-మహిళ అఘోరి సంచలన వ్యాఖ్యలు



శంషాబాద్ 13, నవంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) తెలంగాణకు అఘోరీ తిరిగి శంషాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ కాలనీకి ఆమె చేరుకుంది. ఇటీవల ధ్వంసమైన నవగ్రహ విగ్రహాలను సందర్శించింది. అఘోరీని చూడడానికి జనాలు పెద్ద ఎత్తున చేరుకున్నారు. జనాలను కంట్రోల్ చేసేందుకు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు పోలీసులు. హిందూ ధర్మం రక్షణ కోసం పోరాడుతుంటే తనను అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం అని అఘోరీ మండిపడ్డారు. హిందూ దేవాలయాలు ఆడపిల్లలపై అఘాయిత్యా లకు నిరసనగా తాను ఆత్మాహుతి చేసుకుంటా అని మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. సనాతన ధర్మం జోలికి వస్తే తాను సహించను అని తెలిపింది. ఎక్కడ ఆడపిల్ల కి అన్యాయం జరిగితే అక్కడ తానుంటా అని పేర్కొంది. అంతేకాకుండా తెలంగాణలో తనను అపే మగాడు ఇంకా పుట్టలేదని సంచలన వ్యాఖ్యలు చేసింది. తెలంగాణలో శివ తాండవం జరగబోతుం దని ఆడపిల్ల మీద చేయి వేసినవాడి మర్మాంగాలు కోసేస్తా అని అఘోరీ చెప్పుకొచ్చింది.

తెలంగాణలో ఆలయాలను ధ్వంసం అవుతుంటే ప్రభుత్వం ఏం చేస్తుంది అని మండిపడింది. మరోవైపు పవన్ కళ్యాణ్ కూడా సనాతన ధర్మం కోసం పోరాడుతున్నారని అయితే ఆయన నుంచి తనకు ఎటువంటి సందేశం ఇంకా అందలేదని అఘోరీ చెప్పుకొచ్చింది. బెల్లంపల్లిలో నిర్వహించే లక్ష దీపాల మహోత్సవానికి తరలి రండి అని చెప్పింది. సనాతన ధర్మాన్ని కాపాడే బాధ్యత మనందరిపై ఉందని తెలిపింది. స్త్రీలపై దాడులను ఆపే శక్తి మన దగ్గర ఉందని చెప్పుకొచ్చిం ది. గోహత్యలను నివారిం చేందుకు పోరాడుదాం అని చెప్పుకొచ్చింది.

# అన్నారంలో భారీ చోరీ..!

- తాళం వేసిన ఇంట్లో రూ. 6 లక్షలు దొంగతనం
-మూడు రోజుల క్రితం దొంగతనం జరిగినట్లు అనుమానాలు
-పెళ్లి కోసం బూర్గుల వెళ్లిన మహిళ
-సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, క్లూస్ టీమ్ సభ్యులు



ఫరుక్ నగర్ నవంబర్ 13, (నీలగిరి ఎక్స్ ప్రెస్): కిరాణా షాపును నడుపుకుంటూ వచ్చిన ఆదాయంతో జీవిస్తున్న ఓ ఒంటరి మహిళ ఇంట్లో దాచుకున్న ఆరు లక్షల రూపాయల నగదును దొంగలు కొట్టేశారు. ఈనెల తొమ్మిదిన ఫరుక్ నగర్ మండలం బూరుగులలో తన ఆడబిడ్డ కుమారుడి పెళ్లి ఉందని అన్నారం గ్రామానికి చెందిన బొక్క లక్ష్మమ్మ అనే మహిళ ఇంటికి తాళం వేసి బూర్గులకు వెళ్ళింది. ఈనెల 9న పెళ్లికి వెళ్లిన లక్ష్మమ్మ తిరిగి 13వ తేదీ బుధవారం ఇంటికి వచ్చింది. ఇంటి ముందు వేసిన తాళం వేసినట్టుగానే ఉన్నప్పటికీ ఇంటి వెనకాల నుండి దొంగలు ఇంట్లోకి ప్రవేశించి ఓ సెల్ఫ్ లో డబ్బాలో పెట్టిన ఆరు లక్షల రూపాయల నగదును దూసుకెళ్లారు. బీరువాలు పెట్టకుండా ఒక డబ్బాలు వేసి సెల్ఫులో పెట్టుకున్న నగదును దొంగలు అత్యంత చాకచక్యంగా దొంగిలించారు. ఈనెల 10న రాత్రి సమయంలో ఇంటి వద్ద కొంత అలజడి జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. అదేరోజు దొంగతనం జరిగి ఉండవచ్చని స్థానికులు భావిస్తున్నారు. ఇంటిముందు వేసిన తలం వేసినట్టుగానే ఉందని సీసీ కెమెరాలు కూడా ఉన్నాయని చెబుతున్నారు. లక్ష్మమ్మ భర్త చనిపోవడంతో ఇంట్లో ఒంటరి మహిళగా జీవిస్తుంది. కిరాణా షాపు పెట్టుకుని బ్రతుకుతెరువు చేసుకుంటుంది. ఈ నేపథ్యంలో వివాహానికి వెళ్లిన లక్ష్మమ్మ ఇంటిని గమనించిన దొంగలు ఆరు లక్షల రూపాయల నగదును దూసుకెళ్లారు. సంఘటన స్థలాన్ని స్థానిక పోలీసులు అదేవిధంగా క్లూస్ టీం చేరుకొని విచారణ జరుపుతుంది. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## పట్టుబడిన వాహనాలు వేలంపాట

- ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి



కల్వకుర్తి నవంబర్13( నీలగిరి ఎక్స్ ప్రెస్ ) నాగర్ కర్నూల్ జిల్లాలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలు ఈనెల 14వ తేదీన వేలం నిర్వహించినట్టు కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.ఇందులో ద్విచక్ర వాహనాలు ఆటోలు నాలుగు చక్రాల వాహనాలు కలవు ఆసక్తి ఉన్నవారు ప్రభుత్వము నిర్దేశించిన రుణాన్ని డిపాజిట్ డిపాజిట్ చెల్లించివేలం పాటలో పాల్గొనగలరని కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ తెలిపారు.


## నిరుపేదల ఆరోగ్యానికి అండగా సీఎం సహాయనిధి

- మెకానిక్ బాబా



ఆమనగల్లు, నవంబర్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్)) నిరుపేదల ఆరోగ్యానికి అండగా నిలుస్తూ, వారి ఆర్థిక స్వావలంభనే లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోంది. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆపదలో ఉన్న అభాగ్యులకు ఆర్థిక భరోసా కల్పించి ఆదుకుంటున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలంతా జేజేలు పలుకుతున్నారు. ఈ క్రమంలో, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని నిజంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన జంతుక ఎల్లయ్యకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 60,000 రూపాయల చెక్కును బుధవారం స్థానిక నాయకులతో కలిసి కెవిన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా అందజేశారు. ఈ కార్యక్రమంలో NSUI జిల్లా కార్యదర్శి ఫరీద్, కొండల్, మద్దూరి శ్రీనివాస్, పెయింటర్ సంఘం అధ్యక్షులు మహేష్, నరేష్, అంబులెన్స్ శీను, రమేష్, జంతుక శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్ అందజేత



వెల్దండ, నవంబర్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్) వెల్దండ మండల పరిధిలోని రాగాయి పెల్లి గ్రామంలో, ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన సేవ్వ అంజయ్య చికిత్స కోసం హైదరాబాదులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం తీసుకుంటున్నారు. బీద కుటుంబం కావడంతో, ఆయన చికిత్సకు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల, సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న అంజయ్యకు, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ప్రభుత్వం 48,000 రూపాయలు మంజూరు చేసింది. సింగల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్ బుధవారం నాడు సేవ్వ అంజయ్యకు 48,000 రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండల్ యాదవ్, ఇదమయ్య, రామచంద్రి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర కమిషన్ చైర్మన్‌కు సింగల్ విండో డైరెక్టర్ నాగుల్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ తొలి పొద్దు ఉద్యమాల ఊపిరి ఖాళోజి

బిజెపి మండల ఉపాధ్యక్షులు శివ శంకర్ రెడ్డి



వనపర్తి నవంబర్ 13 (నీలగిరి ఎక్స్ప్రెస్): ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు వర్ధంతి సందర్భంగా బుధవారం కొత్తకోట మండల బిజెపి ఉపాధ్యక్షులు సందు శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ కాళోజి నారాయణరావు తెలంగాణ తొలి పొద్దు అని ఉద్యమాలకు ఒక ఊపిరి లాంటి వాడని ఆయన వర్ధంతి సందర్భంగా సేవలను, మనమందరం స్మరించుకోవాలనిఅన్నారు. ప్రజాపక్షాన నిలిచి ధిక్కారమే జీవితంగా స్ఫూర్తివంతమైన జీవితాన్ని గడిపిన మానవతావాది కాళోజీ అని అయన పేర్కొన్నారు.బతుకంతా తెలంగాణ కోసమే అర్పించిన అక్షర తపస్వి కాళోజీ అంటూ కీర్తించారు.ఇలాంటి మహానుభావులను స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణలో ఎందరో కాళోజీలు పుడతారని ఆయన అన్నారు.

## సరస్వతి అమ్మవారికి మకర తోరణం



షాద్ నగర్ నవంబర్ 13, (నీలగిరి ఎక్స్ ప్రెస్):
మకర తోరణం తయారీకి శిల్పి శివాచారికి మూడున్నర కిలోల వెండి దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చందాల ద్వారా సేకరించిన మొత్తంలో ఖర్చులు పోను మిగిలిన రూపాయలతో సరస్వతి అమ్మవారికి వెండి మకర తోరణం చేయాలని నిర్ణయించి మూడున్నర కిలోల వెండిని శిల్పి శివాచారికి ఇవ్వడం జరిగిందని షాద్ నగర్ పట్టణ ఆర్య వైశ్య సంఘం కమిటీ తెలిపింది.

## రేపు కొత్తూరు మున్సిపాలిటీలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**-ఎలక్ట్రిసిటీ ఏఈ రమేష్ గౌడ్**



కొత్తూరు నవంబర్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):
కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని రేపు ఉదయం 09 గంటల నుండి మధ్యాహ్నం 1.గంటల వరకు కొత్తూరు తండా,అలాగే నందిగామ మండలంలోని నాట్కో, రంగాపూర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రమేష్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..11 kv విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మత్తులు కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.దయచేసి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## నవంబర్ 18న శివ మారుతి గీతా మందిరం రాజగోపుర నిర్మాణ పూజా కార్యక్రమం

**-ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ఆహ్వానించిన దేవాలయ కమిటీ**



షాద్ నగర్ నవంబర్ 13,(నీలగిరి ఎక్స్ ప్రెస్):
నవంబర్ 18వ తేదీ సోమవారం రోజున నగర్ పట్టణంలో అతి ప్రఖ్యాతి గాంచిన శివ మారుతి గీతా అయ్యప్ప మందిరం రాజగోపుర నిర్మాణానికి పూజా కార్యక్రమాలు జరగనున్నాయి. రాజగోపుర నిర్మాణ పూజా కార్యక్రమం సందర్భాన్ని పురస్కరించుకుని దేవాలయ కమిటీ వారు షాద్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను పూజా కార్యక్రమానికి హాజరు కావలసిందిగా ఆహ్వానించారు. ఆహ్వానించిన వారిలో దేవాలయ అధ్యక్షులు లష్కర్ ఆంజనేయులు గుప్తా, ప్రధాన కార్యదర్శి రేటికల్ నందీశ్వర్, కోశాధికారి దాస కృష్ణయ్య, దేవాలయ అర్చకులు రవి శర్మ ఉన్నారు. నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, గౌరవ శాసనసభ్యులు తెలిపారు. ఇలాంటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టి నందుకు దేవాలయ కమిటీని అభినందించారు.

## క్రీడలతో ఆరోగ్యానికి ఎంతో మేలు

**-కరాటే పోటీల్లో మాస్టర్ మైండ్స్ విద్యార్థుల ప్రతిభ...**
**-కరస్పాండెంట్ లావణ్య రంగారెడ్డి**



వనపర్తి నవంబర్ 13 (నీలగిరి ఎక్సప్రెస్):
క్రీడలతో ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుందని మాస్టర్ మైండ్స్ పాఠశాల కరస్పాండెంట్ ఈర్లదిన్నె లావణ్య రంగారెడ్డి అన్నారు.హైదరాబాదులోని కూకట్ పల్లిలో నిర్వహించినటువంటి నేషనల్ ఓపెన్ కరాటే కుంపు తైక్వాండో ఛాంపియన్షిప్ లో పెబ్బేరు మాస్టర్ మైండ్స్ పాఠశాల విద్యార్థులు వివిధ ఈవెంట్లలో పాల్గొని ప్రథమ ద్వితీయ బహుమతులు కైవసం చేసుకున్నారు.ఈ పోటీల్లో గెలుపొందినటువంటి జోషిక మేఘన తస్మిన్ దేవాన్ష్ గౌతమ్ జస్విత్ లను, సరోజిని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి కరస్పాండెంట్ లావణ్య రంగారెడ్డి సన్మానించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ... విద్యార్థులకు చదువుతోపాటు వ్యాయామం చాలా అవసరమని తెలిపారు. కార్యక్రమంలో పిఈటి దామోదర్,ఉపాధ్యాయులు రమణ మరియు విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# రైతుల భూములు బలవంతంగా సేకరించొద్దు

**-వికారాబాద్ ఘటనకు రాష్ట్ర ప్రభుత్వానిదే బాధ్యత**
**- రైతులపై కేసులు నమోదు చేయొద్దు**
**-వ్యవసాయానికి పనికి రాని భూములనే తీసుకోవాలి**
**- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని డిమాండ్**




హైదరాబాద్ నవంబర్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్ )
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గమైన కొడంగల్ లోని లగచర్ల గ్రామంలో జరిగిన ఘటన రైతుల ఆగ్రహాన్ని సూచిస్తున్నదని తెలంగాణ రాష్ట్ర సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. రైతులు తమ భూములను కోల్పోవడానికి సిద్ధంగా లేరనే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా గమనించాలని మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఎక్కడ కూడా రైతుల భూములను బలవంతంగా లాక్కోవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. వికారాబాద్లో సోమవారం జరిగిన ఘటనకు ప్రభుత్వానిదే బాధ్యత అని తెలిపారు. వారికి జీవనాధారమైన భూములను ఎట్టి పరిస్థితుల్లోనూ పరిశ్రమలకు ఇవ్వబోమంటూ రైతులు పదే పదే చెప్పినా ప్రభుత్వం మొండిగా వ్యవహరించిందని విమర్శించారు. చివరకు జిల్లా కలెక్టర్, అధికారులు చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ నిరసనలతో ప్రారంభమై ప్రతిఘటనకు దారితీసిందని వివరించారు. రైతులపై ఎలాంటి కేసులను నమోదు చేయొద్దని కోరారు. పరిశ్రమల పేరుతో రాష్ట్రంలో అనేక చోట్ల రైతుల భూములను బలవంతంగా లాక్కుని వారిని రోడ్డున పడేసే చర్యలకు ప్రభుత్వం పూనుకుంటున్నదని తెలిపారు. రంగారెడ్డి జిల్లా ముచ్చర్ల ఫార్మా సిటీపై ఎన్నికల ముందు ఇచ్చిన మాట మార్చడంతో అక్కడ కూడా ఆందోళనలు సాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ ఘటనలతోనైనా ప్రభుత్వం భూసేకరణ పట్ల తన వైఖరిని మార్చుకుని, పరిశ్రమల కోసం వ్యవసాయానికి పనికిరాని భూములను మాత్రమే సేకరించాలని ఆయన డిమాండ్ చేశారు.

# షాద్ నగర్ లో రోడ్డు ప్రమాదం

**-కారు యాక్సిడెంట్ లో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు**
**-అగ్నిమాపక కేంద్రం వద్ద జరిగిన సంఘటన**
**-టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు**



షాద్ నగర్ నవంబర్ 13,(నీలగిరి ఎక్స్ ప్రెస్)
షాద్ నగర్ పట్టణంలోని అగ్నిమాపక కేంద్రం వద్ద మారుతి కంపెనీకి చెందిన వ్యాగన్ఆర్ కారు, టీవీఎస్ ఎక్సెల్ పై ఉన్న ఒక వ్యక్తిని ఢీకొట్టడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాద్ నుండి షాద్ నగర్ కు వస్తున్న కారు, దాని డ్రైవర్ నిర్లక్ష్యంగా అతివేగంతో నడపడం వల్ల టీవీఎస్ ఎక్సెల్ పై ఉన్న ఫరూక్ నగర్ కు చెందిన చాకలి బాలరాజును ఢీకొట్టి, అంతే స్పీడ్ లో వెళ్లి రోడ్డు ప్రక్కనే ఉన్న కరెంటు స్తంభానికి ఢీకొట్టడంతో స్తంభం సగానికి వంగిపోయి కరెంటు ప్రసారంలో అంతరాయం ఏర్పడింది. తీవ్ర గాయాల పాలైన బాలరాజును ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ అతనికి ప్రథమ చికిత్స చేసి, పూర్తి చికిత్స నిమిత్తం హైదరాబాదుకు తరలించినట్టు సమాచారం. ప్రమాదం జరగడానికి కారు డ్రైవర్ నిర్లక్ష్యం అతివేగమే కారణమని అక్కడున్న స్థానికుల సమాచారం. విషయం తెలుసుకుని అక్కడకు చేరుకున్న పోలీసులు ప్రమాదంకు గల కారణాలు, మరియు సంఘటనలో గాయపడ్డ వ్యక్తికి సంబంధించిన పూర్తి సమాచారం, మరియు అతని ఆరోగ్య పరిస్థితిపై పూర్తి దర్యాప్తు చేస్తున్నారు.


# 14న ఉద్యోగులపై దాడిని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్త ధర్నాలు

**-తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ లచ్చిరెడ్డి పిలుపు**

హైదరాబాద్ 13, నవంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)
వికారాబాద్ జిల్లాలో అధికారులపై జరిగిన దాడిని ఉద్యోగులే కాకుండా రాజకీయాలకు అతీతంగా అందరూ కూడా ఖండించాలని తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి కోరారు. అధికారం లేకనో, లేదా అధికారం కోసమో, లేదా ఉద్యోగులపై దాడికి ప్రేరేపించడం, చేయించడం సరైన చర్య కాదన్నారు. రాష్ట్రంలోని ఉద్యోగులందరూ రాష్ట్ర ప్రజలకు, అన్ని రాజకీయ పార్టీలకు సమాననమేనన్నారు. కానీ, అధికారులపై జరిగిన దాడిని మాత్రం ఖండించకపోగా, దాడికి పాల్పడిన వారిని పరామర్శించడం ప్రజాస్వామ్యానికే అవమానకరంగా మారే ప్రమాదం ఉందన్నారు. ఇలాంటి ఘటనలు ఇప్పుడే కాదు, భవిష్యత్తులోనూ జరుగొద్దని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టుగా తెలిపారు. ఈ దాడి ఒకరిద్దరు అధికారులపై లేదా రెవెన్యూ శాఖాధికారులపై జరిగిన దాడిగా చూడటం లేదన్నారు. తెలంగాణలోని యావత్తు ఉద్యోగ లోకంపై జరిగిన దాడిగా భావిస్తున్నట్టుగా తెలిపారు. ఇదే అంశమై బుధవారం హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ ఉద్యోగుల జేఏసీ అత్యవసర సమావేశంలో తీసుకున్న పలు నిర్ణయాలను ప్రకటించారు. 14న రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్రంలోని అన్ని కలెక్టరేట్ల ముందు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలు, ధర్నాలు చేపట్టాలని లచ్చిరెడ్డి పిలుపునిచ్చారు. అదే విధంగా రాష్ట్ర రాజధానిలోని హైదరాబాద్ కలెక్టరేట్ వద్ద జరిగే నిరసన, ధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్టుగా తెలిపారు. లిమధ్యాహ్నం 12గంటలకు జరిగే నిరసనలు, ధర్నా కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర నాయకత్వం పాల్గొనాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగే నిరసన ప్రదర్శనలు, ధర్నా కార్యక్రమాలలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల , సీపీఎస్, అవుట్ సోర్సింగ్, ఉద్యోగులు, సంఘాలు, జేఏసీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని లచ్చిరెడ్డి పిలుపునిచ్చారు.

# వీధి కుక్కల సమస్యపై

## ప్రజల ఆందోళన



హైదరాబాద్, నవంబర్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
ప్రజలు వీధి కుక్కల సమస్యపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు వీధి రౌడీలకు, గుండాలకు భయపడేవారు, ఇప్పుడు వీధి కుక్కలకు భయపడుతున్నారు. చిన్న పిల్లలను ఆడుకోనిక ఆరుబయటకు పంపించలేము, పిల్లలను కిరాణం కొట్టుకు ఏమైనా తెచ్చుకోమని ఒంటరిగా పంపలేము అనే పరిస్థితి నెలకొంది. స్కూల్ పిల్లల చేతిలో ఉన్న లంచ్ బ్యాగ్, చికెన్ కవర్, మటన్ బొక్కలను కుక్కలు దాడి చేసి లాక్కుంటున్నాయి. పిల్లలు భయంతో పరుగెత్తితే వారిని వెంట పడి వేటాడి మరి కరుస్తున్నాయి. ఆడవారిని, వృద్ధులను కూడా దాడి చేస్తున్నాయి. కార్లను, బైకులను వెంబడిస్తున్నాయి. ప్రజాప్రతినిధులను అడిగితే చేతులెత్తేస్తున్నారు. అధికారులు కాలనీలో ఉన్న కుక్కలను ఒకటో రెండో పట్టుకొని పక్క కాలనీలో వదిలి వెళ్లుతున్నారు తప్ప శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం లేదు. రాష్ట్రం మొత్తం అన్ని గ్రామాలలో, కాలనీలలో ఇదే పరిస్థితి. ఎన్ని ఘటనలు జరిగినా ప్రభుత్వం స్పందించడం లేదు. కోళ్లఫారాల నుంచి, చికెన్ సెంటర్ల నుంచి పడేసే కోళ్ల వ్యర్థపదార్థాలు, చనిపోయిన కోళ్ల మాంసానికి అలవాటు పడిన కుక్కలు క్రూరంగా మారిపోతున్నాయి. నియంత్రణ లేకపోవడం వల్ల వాటి సంతతి పెరుగుతోంది. జంతుప్రేమికులు వాటిని హింసించ వద్దని అంటున్నారు. ప్రజలను హింసిస్తే పట్టించుకునే నాథుడు లేడు. ప్రభుత్వం ఈ సమస్యపై స్పందించి, వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, సకాలంలో మందులు, వ్యాక్సిన్లు వేయాలని ప్రజలు కోరుతున్నారు. మొక్కలను పెంచమని చెప్పే సామాజిక వేతలు, కుక్కలను నియంత్రించాలని ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన ఎమ్మార్వో



వంగూరు, నవంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)
 వంగూరు మండలం కొండారెడ్డిపల్లి, మా చిన్నోనిపల్లిలో సమగ్ర కుటుంబ సర్వే పురోగతిని జిల్లా అధికారులు శనివారం పరిశీలించారు. వంగూరు ఎమ్మార్వో మురళీమోహన్, డిటిఓ వెంకటరమణ గ్రామాల్లో నిర్వహిస్తున్న కుటుంబ సర్వే పనితీరును పరిశీలించారు. సర్వే సిబ్బందితో మాట్లాడి, సర్వేలో ప్రజల భాగస్వామ్యం, సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజల సహకారం ఉంటే సర్వే త్వరగా పూర్తవుతుందని, అందరూ సిబ్బందికి సహకరించాలని అధికారులు సూచించారు. సర్వే సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, అవసరమైన చోటు సిబ్బందికి సాయం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మురళీమోహన్, డిటిఓ వెంకటరమణ పాల్గొని సర్వేలో పాల్గొనే సిబ్బందికి మార్గదర్శకాలు ఇచ్చారు.

## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం




ఆమనగల్, నవంబర్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
 ఆమనగల్ పట్టణంలో, ఐక్యత ఫెడరేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో, కల్వకుర్తి నియోజకవర్గ ప్రజల కోసం ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ శిబిరం నవంబర్ 19 మంగళవారం నుండి 27 బుధవారం వరకు ప్రతిరోజు ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు వైద్య పరీక్షలు చేస్తుంది. కంటి పరీక్షలతో పాటు, కంటి శుక్లాలను వెంటనే సర్జరీ చేయబడుతుంది. ఉచిత కంటి పరీక్షల్లో పాల్గొనేవారు ఆధార్ కార్డు జిరాక్స్ తప్పనిసరిగా తీసుకొని రావాలి. కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలందరూ ఈ ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది.

## గ్రూప్ 3 పరీక్షలపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం



నాగర్ కర్నూల్, నవంబర్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)
 నగర్ కర్నూల్ పట్టణంలో గ్రూప్-3 పరీక్షల నిర్వహణకు సంబంధించి జిల్లా కలెక్టర్ బా. దావత్ సంతోష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, పోలీస్ శాఖ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్షలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**- అధికారులకు మార్గదర్శకాలు**

కలెక్టర్ బా. దావత్ సంతోష్ అన్ని విభాగాల అధికారులను, పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా చర్యలు పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు మార్గదర్శకాలు అందించారు.

## లింగాల మండలంలో 10 వ క్రీడా పోటీలు ప్రారంభం



లింగాల, నవంబర్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
 లింగాల మండల పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల క్రీడా మైదానంలో 10వ జోనల్ క్రీడా పోటీలు ఘనంగా జరుగుతున్నాయి. నల్లమల్ల అటవీ ప్రాంతంలోని మారుమూల గిరిజన గ్రామం లింగాల, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాల 13 గురుకులాలకు వేదిక కావడం విశేషం.
ఈ కార్యక్రమంలో, రంగినేని శ్రీనివాసరావు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, "క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తాయి. క్రీడల అభివృద్ధికి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పట్టు నిఇచి, విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి చూపించాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు". క్రీడా పోటీలలో అథ్లెటిక్స్, చెస్, క్యారమ్ బోర్డ్ వంటి ఆటలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, మాజీ వైస్ ఎంపీపీ నారాయణ గౌడ్, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉల్లం గోండ్ల రాజు, ఉమామహేశ్వర దేవస్థానం కమిటీ డైరెక్టర్ అంబటిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ జనార్ధన్, మాజీ సర్పంచ్ మల్లయ్య, మాజీ ఎంపీటీసీ మల్లేష్, మండల జనరల్ సెక్రెటరీ లక్ష్మణ్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు సాయి, చించేటి శివ, హరితేజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విహెచ్ ఆర్ పోరాట కృషి ఫలితమే

## బతుకమ్మ కుంట పునర్నిర్మాణం





అంబర్ పేట, 13 నవంబర్,(నీలగిరి ఎక్స్ ప్రెస్)
 బతుకమ్మ కుంట ను హైడ్రా కమిషనర్ రంగనాథన్ పర్యటించి పనులను ప్రారంభించారు. రెండు నెలలలో ఈ యొక్క బతుకమ్మ కుంట సుందరీ కరణ పనులు పూర్తి చేస్తామని తెలియజేశారు. గత నలభై ఏళ్లుగా కబ్జాకి గురి అయిన బతుకమ్మ కుంట పైన మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు పోరాటం చేస్తూ వచ్చారు. ఇక్కడ ఒక నీటి సరస్సు వాకర్స్ వాకింగ్ చేయడానికి వీలుగా వాకింగ్ ట్రాక్, పిల్లలు ఆడుకునే విధంగా ఉద్యానవనం, జిమ్ లాంటి అన్ని సౌకర్యాలు గల ఒక సుందరమైన సరస్సును ఇక్కడ నిర్మించాలని వి.హనుమంతరావు కోరారు. ఈ సందర్భంగా ఈరోజు బతుకమ్మ కుంట ను హైడ్రా కమిషన్ రంగనాథన్ సందర్శించి, ఈ బతుకమ్మ కుంట పరివాహక ప్రాంత ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఇక్కడ వి హెచ్ ఆర్ కోరిన విధంగా అన్ని అభివృద్ధి పనులు జరిగేలా చూస్తామని తెలియజేశారు. హైడ్రా డిప్యూటీ కలెక్టర్ సుధా, ఎమ్మార్వో వి.మీరాబాయి, సర్కిల్ నెంబర్ 16 జోనల్ కమిషనర్ మారుతి దివాకర్, ఏసిపి రఘు, సీఐ అశోక లతో కలిసి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీసీసీ జనరల్ సెక్రెటరీ ఆర్ .లక్ష్మణ్ యాదవ్, ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు పంజాల జ్ఞానేశ్వర్ గౌడ్, పుల్ల నారాయణస్వామి, గరిగంటి రమేష్, దిండి రాంబాబు, పులి జగన్, పీసీసీ కార్యదర్శులు లక్పతి యాదగిరి గౌడ్, శంభుల శ్రీకాంత్ గౌడ్, పి.రామ్మోహన్ రావు, కుంకుమ రాజేశ్వరరావు, గడ్డం శ్రీధర్ గౌడ్, ఈ ప్రభాకర, కోటం అనిల్, రావుల సుధాకర్ ,షేక్ జమీర్ ,టి కృష్ణ గౌడ ,సి సుధాకర్ సందీప్ గౌడ , లక్ష్మణ, ఠాకూర్ హరి తిలక్ సింగ ఫరీద మహిళా నాయకులు విజితా రెడ్డి శాంతమ్మ షహనాస ఫాతిమా సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాజ్ కిరణ్ మహేందర, కోట్ల కిరణ్ మణికాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకో పార్కును సుందరంగా తీర్చిదిద్దాలి

**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వనపర్తి నవంబర్ 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్):
వనపర్తి పట్టణంలోని ఏకో పార్కును సుందరంగా తీర్చి దిద్దేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో అటవీ సంరక్షణ, గిరిజనుల పోడు పట్టాల సమస్యలు, రెవెన్యూ, అటవీ శాఖ భూ వివాదాల పై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఏకో పార్కులో ప్రజలు సేద తీరేందుకు, వ్యాయామం, ఉదయం నడకకు ఓపయోగ పడే విధంగా మౌలిక సదుపాయాలతో పాటు సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి ఇవ్వాలని అటవీ శాఖ అధికారిని సూచించారు. సైక్లింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోడు పట్టాల సమస్యలు ఏమున్నాయి అని ఆరా తీయగా పోడు పట్టాలకు గత సంవత్సరం 3214 దరఖాస్తులు చేసుకోగా ఎఫ్.ఆర్.సి ద్వారా 676 దరఖాస్తులు ఆమోదించి జిల్లా కమిటీకి నివేదించగా 311 దరఖాస్తులు జిల్లా కమిటీ ద్వారా ఆమోదించి 364 దరఖాస్తులు తిరస్కరించినట్లు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. మిగిలిన 2565 ఎఫ్.ఆర్.సి ద్వారా తిరస్కరించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఎలాటి దరఖాస్తులు పెండింగ్ లో లేవని అటవీ శాఖ అధికారి వివరించారు. వనపర్తి మండలంలోని దత్తా యపల్లి నుండి ముందరి తాండా వరకు, అంజనగి తాండా కు సి.సి. రోడ్డుకు అటవీ శాఖ అనుమతి లభించినట్లు తెలిపారు. కర్నే తాండా, దత్తాయ పల్లి, దొంతికుంట తాండా పరిధిలో ఇరిగేషన్ శాఖకు సంబంధించి స్థలం విషయంలో పరిశీలిస్తున్నట్లు తెలిపారు.
 అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, షెడ్యూల్డు తెగల సంక్షేమ శాఖ అధికారి సుబ్బా రెడ్డి, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 3 పరీక్షలను జిల్లాలో అత్యంత పకడ్బందీగా నిర్వహిస్తాం

**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వనపర్తి నవంబర్ 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్):
నవంబర్, 17, 18 తేదీలలో నిర్వహించే గ్రూప్ 3 పరీక్షలను వనపర్తి జిల్లాలో అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. గ్రూప్ 3 పరీక్షల నిర్వహణ పై బుధవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ పి. మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 8312 మంది విద్యార్థులు గ్రూప్ 3 పరీక్షలు సజావుగా రాసేందుకు 31 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు తో పాటుగా అన్ని పరీక్ష కేంద్రంలో సి.సి. టి.వి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షకు ప్రశాంతంగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి బాధ్యతలు అప్పగించడం జరిగింది. ప్రతి సెంటరుకు డిపార్టుమెంటల్ ఆఫీసర్లు, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లు, చీఫ్ ఎగ్జామినేషన్ సూపరింటెండెంట్, రూట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వడం జరిగింది. పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలు, విద్యార్థులకు చెక్ చేసి పంపడం తదితర అన్ని ముందస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నట్లు తెలియజేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అడిషనల్ ఎస్పీ తేజావత్ రామదాసు, ఇతర అధికారులు వి.సి.లో పాల్గొన్నారు.

## నేటి నుండి గ్రంథాలయ వారోత్సవాలు

వనపర్తి జిల్లా గ్రంధాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్



వనపర్తి నవంబర్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
సమాజాన్ని విద్య పరంగా చైతన్య పరచడంలో గ్రంధాలయాలు కీలక a పాత్ర పోషిస్తాయని వనపర్తి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్ అన్నారు. ఈనెల 14 నుండి 19 వరకు గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పుస్తక ప్రదర్శన, జిల్లాలోని పాఠశాలల విద్యార్థులకు చిత్రలేఖనం, చదరంగం, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## తెలంగాణ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన..



రంగారెడ్డి బ్యూరో విభాగం 13, నవంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్):
హైదరాబాదులో రెండు రోజుల పాటు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన...ఈనెల 21, 22 తేదీల్లో హైదరాబాదులో పర్యటించనున్న రాష్ట్రపతి.ఈ నెల 21న సాయంత్రం హాకీంపేట విమానాశ్రయానికి చేరుకుని,అక్కడి నుంచి నేరుగా ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే కోటి దీపోత్సవానికి హాజరు కానున్నారని మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.. అనంతరం హైటెక్ సిటీలోని శిల్పకళా వేదికలో 22వ తేదీన లోక్ మంతన్ 2024 ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు...

# బిజినెస్

## తగ్గిన బంగారం ధరలు..

### వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..



బంగారం వెండి కొనుగోలు చేయాలనుకుంటున్నారా? అయితే మీకు గుడ్ న్యూస్.. ఇటీవల రికార్డు గరిష్టాలకు చేరుకున్న బంగారం ప్రస్తుతం స్థిరీకరణకు గురవుతోంది. దీపావళికి ముందు బంగారం, వెండి రేట్లు భారీగా పెరిగి ఆల్‌టైమ్ గరిష్టానికి చేరుకున్నాయి. ప్రస్తుతం క్రమంగా తగ్గుతున్నాయి. ఈ నేపథ్యంలో నేడు (నవంబర్ 13న) ఉదయం 7.00 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. రూ. 77, 280కి చేరింది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 77, 430కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 70, 990కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 77, 280కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 70, 840కి చేరింది. వెండి ధరలు కేజీకి వంద రూపాయలు తగ్గాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం

-ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 77, 430కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 70, 990కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 77, 280కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 70, 840కి చేరింది. వెండి ధరలు కేజీకి వంద రూపాయలు తగ్గాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం

## నగర ప్రజలకు అనువైన ఈవీ స్కూటర్ ఇదే..

దాదాపు అన్ని ద్విచక్ర వాహనాల కంపెనీలూ ఈ విభాగంలోకి ఎంట్రీ ఇచ్చాయి. ఈ నేపథ్యంలో జెలియో ఈబైక్స్ కంపెనీ తన ఎక్స్ మెన్ 2.0 ఎలక్ట్రిక్ స్కూటర్ ను మార్కెట్ లోకి విడుదల చేసింది. జెలియో ఈబైక్స్ తన ఎక్స్ మెన్ సిరీస్ లోని అప్ గ్రేటెడ్ వెర్షన్ ఎక్స్ మెన్ 2.0 ఎలక్ట్రిక్ స్కూటర్ ను నవంబర్ 12వ తేదీన విడుదల చేసింది. ముఖ్యంగా నగర ప్రజల అవసరాలకు అనుగుణంగా దీన్ని రూపొందించింది. ఈ కొత్త స్కూటర్ స్పెషల్ లుక్ తో ఆకట్టుకుంటోంది. రెండు రకాల బ్యాటరీ ఎంపికలు, నాలుగు వేరియంట్లలో అందుబాటులోకి వచ్చింది. లెడ్ యాసిడ్ వేరియంట్ 60వీ 32 ఏహెచ్ రూ.71,500కు, 7వీ 32ఏహెచ్ రూ.74 వేలు పలుకుతోంది. అలాగే లిథియం - అయాన్ వేరియంట్ లో 60వీ 30 ఏహెచ్ ధరను రూ.87,500, 74వీ32ఏహెచ్ ధరను రూ.91,500గా నిర్ణయించారుఎక్స్ మెన్ 2.0 ఎలక్ట్రిక్ స్కూటర్ గరిష్ట వేగం గంటకు 25 కిలోమీటర్లు మాత్రమే. ఒక్కసారి చార్జింగ్ చేస్తే దాదాపు వంది కిలోమీటర్లు పరుగులు పెడుతుంది. 60/72వీ బీఎల్డీసీ



మోటార్లను దీనిలో అమర్చారు. ఒక్కసారి చార్జింగ్ చేయడానికి 1.5 యూనిట్ల విద్యుత్ ఖర్చవుతుంది. ఈ స్కూటర్ బరువు 90 కిలోలు, అలాగే 180 కేజీల వరకూ బరువును మోస్తుంది. లెడ్ యాసిడ్ బ్యాటరీని చార్జింగ్ చేయడానికి 8 నుంచి 10 గంటలు, లిథియం - అయాన్ వేరియంట్ చార్జింగ్ కు 4 నుంచి 5 గంటల సమయం పడుతుంది. బ్యాటరీకి ఏడాది లేదా పది వేల కిలోమీటర్ల వరకూ వారంటీని ఇస్తున్నారు.

అలాగే గ్రీన్, వైట్, సిల్వర్, రెడ్ కలర్లలో ఈ స్కూటర్ విడులైంది.

ఎక్స్ మెన్ 2.0 లో అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఫ్రంట్ మరియు రియర్ డిస్క్ బ్రేకులు, ముందు అల్లాయ్ వీల్స్, వెనుక హబ్ మోటారు ఏర్పాటు చేశారు. స్కూటర్ ముందు భాగంలో టెలిస్కోపిక్, వెనుక స్ప్రింగ్- లోడెడ్ షాక్ అబ్జర్వర్లు అమర్చారు. ఇక యాంటి థెఫ్ట్ అలారం, సెంట్రల్ లాకింగ్, రివర్స్ గేర్, పార్కింగ్ స్పీచ్, యూఎస్ బీ చార్జర్, డిజిటల్ డిస్ ప్లే తదితర అదనపు ఫీచర్లు ఉన్నాయి. ఎక్స్ మెన్ 2.0 స్కూటర్ గరిష్ట వేగంతో తక్కువగా ఉన్నప్పటికీ సమర్థవంతంగా పనిచేస్తుంది. ముఖ్యంగా పట్టణాల్లోని ట్రాఫిక్ లో సులభంగా ప్రయాణం చేయవచ్చు. ధర తక్కువగా ఉండడంతో పాటు అనేక ఫీచర్లు ఆకట్టుకుంటున్నాయి. తక్కువ స్పీడ్ గల ఎలక్ట్రిక్ స్కూటర్ విభాగంలో మంచి గుర్తింపు లభిస్తుందని భావిస్తున్నారు.

## 2025-డస్టర్‌తో భారత్ మార్కెట్లోకి త్వరలో రెనాల్ట్ ఎంట్రీ..!

ప్రముఖ కార్ల తయారీ సంస్థ రెనాల్ట్ తన కంపాక్ట్ ఎస్‌యూవీ డస్టర్ మోడల్ కారును వచ్చే ఏడాది భారత్ మార్కెట్లో ఆవిష్కరించనున్నది. ప్రస్తుతం ఇండియన్ రోడ్లపై ప్రయోగాత్మకంగా పరీక్షిస్తున్నారు. రెనాల్ట్ గ్లోబల్ మోడల్ కార్లు సాండెరో , లొగాన్ మోడల్ కార్ల మాదిరిగా 2024 డస్టర్ కంపెనీ సీఎంఎఫ్-బీ ప్లాట్‌ఫామ్‌పై రూపుదిద్దుకున్నది. భారత్ మోడల్ రెనాల్ట్ డస్టర్ పూర్తిగా లోకల్ పరిస్థితులతోపాటు ఇతర కార్లతో పోటీ పడుతుంది. కొత్త డస్టర్ కారులో ప్యాసింజర్లకూ, లగేజీ రూమ్‌కూ మరింత స్పేస్ కల్పిస్తుంది. పాత మోడల్ కారు కంటే కొత్త డస్టర్ కారు పొడవుగా ఉంటుంది. 4340 మిమీ పొడవు, వీల్ బేస్ 2657 ఎంఎం కలిగి ఉంటుంది. న్యూ రెనాల్ట్ డస్టర్ ఐదు డ్రైవింగ్ మోడ్స్ (ఆటో, స్నో, మడ్/ శాండ్, ఆఫ్ రోడ్, ఎకో)తోపాటు 4ఐ4 టెరైన్ కంట్రోల్ కలిగి ఉంటుందని




భావిస్తున్నారు. గ్లోబల్ మోడల్ డస్టర్ వై-షేప్డ్ ఎల్ఈడీ డీఆర్ఎల్స్, రీ డిజైన్డ్ బంపర్ విత్ వెర్టికల్ ఎయిర్ వెంట్స్, ఇంటిగ్రేటెడ్ రౌండ్ ఫాగ్ లాంప్స్, రేర్ లో వై-షేప్డ్ టెయిల్ లైట్స్, రివైజ్డ్ బంపర్ ఉంటాయి. గ్లోబల్ మార్కెట్లో 2024 డస్టర్ మూడు ఇంజిన్ ఆప్షన్లలో అందుబాటులో ఉంది. 1.6 లీటర్ల పెట్రోల్ ఇంజిన్ విత్ టూ ఎలక్ట్రిక్ మోటార్స్ అండ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ ఆప్షన్ కలిగి ఉంటుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 140 బీహెచ్పీ విద్యుత్, 148 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. లీటర్ పెట్రోల్ మీద 24.5 కి.మీ మైలేజీ ఇస్తుంది. 1.2 కిలోవాట్ల బ్యాటరీ యూనిట్ ఉంటుంది. బ్రేక్ రీజనరేషన్‌తో బ్యాటరీ రీచార్జ్ అవుతుంది. ఎలక్ట్రిక్ పవర్‌తో ఇంజిన్ స్టార్టవుతుంది. మిల్లర్ సైకిల్‌పై 1.2 లీటర్ల - 3 సిలిండర్ పెట్రోల్ ఇంజిన్ విత్ 48వాట్ల ఎలక్ట్రిక్ మోటార్ తో వస్తుంది. 6-స్పీడ్ గేర్ బాక్స్ తో నడుస్తుందీ ఇంజిన్. భారత్ లోనూ ఇదే ఇంజిన్ తో వస్తుందని భావిస్తున్నారు. ఇక గ్లోబల్ మార్కెట్లో ఎల్పీజీ - పెట్రోల్ వర్షన్ ఇంజిన్ కూడా ఉంటుంది. పెట్రోల్, ఎల్పీజీ గ్యాస్ ట్యాంకుల్లో 50 లీటర్ల కెపాసిటీ ఉంటుంది. అయితే, భారత్ మార్కెట్లో ఈ ఇంజిన్ తో రెనాల్ట్ డస్టర్ - 2025 మోడల్ కారు వచ్చే అవకాశాలు కనిపించడం లేదు.

## మొండికేస్తే పాకిస్థాన్ బోర్డుకే నష్టం..

### 548 కోట్లు హుష్‌కాకి..!

వచ్చే ఏడాది జరగాల్సిన చాంపియన్స్ ట్రోఫీపై గందరగోళం నెలకొంది. పాకిస్థాన్‌కు భారత జట్టు వెళ్లే పరిస్థితులు కనిపించకపోవడం.. హైబ్రిడ్ మోడల్‌కు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (%పూజదీ%) ససేమిరా అంటుండమే అందుకు కారణం. దాంతో, అంతర్జాతీయ క్రికెట్ మండలి నవంబర్ 11న జరగాల్సిన చాంపియన్స్ ట్రోఫీ ఈవెంట్‌ను రద్దు చేసింది. ఆ మరునాడే బీసీసీఐ అభ్యంతరాలు ఏంటో మాకు చెప్పండి అంటూ ఐసీసీని పీసీబీ కోరింది. ఒకవేళ హైబ్రిడ్ మోడల్‌కు పీసీబీ అంగీకరించకుంటే దక్షిణాఫ్రికాలో టోర్నీని జరిపేందుకు ఐసీసీ ఆలోచలన చేస్తోంది. ఈ నేపథ్యంలో ఎటు చూసినా పాక్ బోర్డుకు పెద్ద ఎదురుదెబ్బ తగిలినట్టే. చాంపియన్స్ ట్రోఫీ 2025 ఆతిథ్యం హక్కులు దక్కించుకున్న పాకిస్థాన్ ఆ దిశగా ఏర్పాట్లు ముమ్మరం చేసింది. ఈ టోర్నీని సజావుగా నిర్వహించడం కోసం ఐసీసీ ఆ దేశ బోర్డుకు రూ.548 కోట్లు కేటాయించిందిదాంతో, సొంతగడ్డపై



చాంపియన్స్ ట్రోఫీని విజయవంతంగా పూర్తి చేసి భారీగా డబ్బులు సమకూర్చుకోవాలి అనుకున్న పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అనుకుంది. కానీ, బీసీసీఐ ఇచ్చిన షాక్‌తో అంతా రివర్స్ అయింది. హైబ్రిడ్ మోడల్‌కు ఓకే చెబితేనే పాక్‌లో చాంపియన్స్ ట్రోఫీ జరిగే వీలుంది. దీంతో.. ఇప్పుడు ఆడకత్తెరలో పోక చెక్కలా తయారైంది మొహ్సిన్ నఖ్వీ బృందం పరిస్థితి.

-కాదని పీసీబీ మొండికేస్తే


ఇప్పుడు పీసీబీ ముందున్న దారి ఒక్కటే. అంతర్జాతీయ క్రికెట్ మండలి సూచించినట్టు హైబ్రిడ్ మోడల్‌కు అంగీకరించాలి. అప్పుడు భారత జట్టు మ్యాచ్‌లు తటస్థ వేదికైన యూఏఈలో జరుగుతాయి. అలా కాదని పీసీబీ మొండికేస్తే టోర్నీని దక్షిణాఫ్రికాకు తరలించేందుకు ఐసీసీ సిద్ధంగా ఉంది. అదే జరిగితే మెగా టోర్నీ ఆతిథ్యం కింద పీసీబీకి ఐసీసీ కేటాయించిన రూ.548 కోట్లు హుష్‌కాకి అయినట్టే.ఆ డబ్బులతో టోర్నీని నిర్వహించడంతో పాటు దేశంలోని స్టేడియాల మరమ్మతులతో పాటు ఆదాయం పెంచుకోవాలనుకున్న పీసీబీ ఆశలు ఆడియాశలు అయినట్టే. షెడ్యూల్ ప్రకారం వచ్చే ఏడాది ఫిబ్రవరిలో చాంపియన్స్ ట్రోఫీ జరగాలి. కానీ, ప్రస్తుతం నెలకొన్న అనిశ్చితి కారణంగా వేదిక ఖరారైన తర్వాతే పూర్తి స్థాయి షెడ్యూల్‌ను ఐసీసీ విడుదల చేయనుందని సమాచారం.

## విధ్వంసక ఆల్‌రౌండర్‌కు గాయం..

### మళ్లీ జట్టులోకి సీనియర్ పేసర్

తొలి రెండు టీ20ల్లో ఇంగ్లండ్ చేతిలో ఓడిపోయిన వెస్టిండీస్‌కు భారీ షాక్. సిరీస్‌లో కీలకమైన మూడో మ్యాచ్‌తో పాటు సిరీస్ మొత్తానికి స్టార్ ఆల్‌రౌండర్ ఆండ్రూ రస్సెల్ దూరమయ్యాడు. ఎడమ మోకాలి గాయంతో బాధ పడుతున్న రస్సెల్‌కు విశ్రాంతి ఇవ్వడం అనివార్యమైంది. దాంతో, విండీస్ సెలెక్టర్లు అతడి స్థానంలో షమర్ స్ప్రింగర్‌ను స్క్వాడ్‌లోకి తీసుకున్నారు.ఇక.. వన్డే సిరీస్‌లో దురుసు ప్రవర్తనతో రెండు మ్యాచ్‌ల నిషేధానికి గురైన సీనియర్ పేసర్ అల్జారీ జోసెఫ్ (%ూశ్రీఓఝతీతీఱ జీశీంవజూష్ట్ర%) మళ్లీ జట్టుతో కలిశాడు. యువ పేసర్ షమర్ జోసెఫ్ స్థానంలో అల్జారీ విండీస్ స్క్వాడ్‌లోకి వచ్చాడు.

**విండీస్‌కు చావోరేవో**



వన్డే సిరీస్ గెలుపొందిన కరీబియన్ జట్టుకు ఇంగ్లండ్ పెద్ద ఝలక్ ఇచ్చింది. కెప్టెన్ జోస్ బట్లర్, ఆల్‌రౌండర్ లివింగ్‌స్టోన్‌ల మెరుపులతో వరుసగా రెండు టీ20ల్లో విజయదుందుభి మోగించింది. దాంతో, ఇక సిరీస్ కాపాడుకోవాలంటే చివరి మూడు మ్యాచుల్లో వెస్టిండీస్ కచ్చితంగా గెలవాలి.

# స్పోర్ట్స్

## కోచ్‌గా 'పాలబుగ్గల' పార్థీవ్..

### గుజరాత్ బ్యాటింగ్ అదిరిపోయేనా..?:





మాజీ చాంపియన గుజరాత్ టైటాన్స్ 18వ సీజన్‌లో టైటిల్ లక్ష్యంగా సిద్ధమవుతోంది. యువకెరటం శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని జట్టును గాడిన పెట్టేందుకు యాజమాన్యం కొత్త బ్యాటింగ్ కోచ్‌ను నియమించింది. మీడియాలో వస్తున్న కథనాలను నిజం చేస్తూ భారత జట్టు మాజీ వికెట్ కీపర్ పార్థివ్ పటేల్ కు అసిస్టెంట్, బ్యాటింగ్ కోచ్‌గా బాధ్యతలు అప్పగించింది.ఐపీఎల్‌లో ఆటగాడిగా, ఆపై టాలెంట్ స్కౌట్‌గా ముంబై ఇండియన్స్ జట్టుకు సేవలందించిన పార్థీవ్ ఇక గుజరాత్ బ్యాటింగ్ యూనిట్‌ను చక్కదిద్దనున్నాడు. 'భారత జట్టు వికెట్ కీపర్‌గా, బ్యాటర్‌గా పార్థివ్ పటేల్‌కు 17 ఏండ్ల సుదీర్ఘ అనుభవం ఉంది. అతడి అనుభవం, తెలివితేటలను జట్టుకు ఎంతో ఉపయోగపడతాయి అని పార్థీవ్ పటేల్ నియామకాన్ని ఖరారు చేస్తూ గుజరాత్ ఫ్రాంచైజీ ఎక్స్‌లో అధికారికంగా పోస్ట్ పెట్టింది.గుజరాత్ టైటాన్స్ 18వ సీజన్‌కు సన్నద్ధం అవుతున్న వేళ పార్థీవ్ పటేల్ అనుభవం ఆ జట్టుకు ఎంతో ఉపకరించనుంది. పరిస్థితులను వేగంగా అర్థం చేసుకోగల పార్థీవ్.. యువక్రికెటర్లకు మార్గనిర్దేశనం చేయగలడు. అతడి రాకతో గుజరాత్ కోచింగ్ సిబ్బంది బలంగా మారనుంది అని గుజరాత్ వెల్లడించింది. పాలబుగ్గల పార్థీవ్‌కు భారత పిచ్‌లపై చక్కని అవగాహన ఉంది. అతడు 2018లో చివరిసారిగా ఐపీఎల్ ఆడాడు. ఆపై బ్యాటింగ్ కన్సల్టెంట్, కోచ్, టాలెంట్ స్కౌట్.. ఇలా పలు బాధ్యతలు నిర్వర్తించాడు.

**అరంగేట్రంలోనే కప్**

ఐపీఎల్ అరంగేట్రంలోనే కప్ కొట్టిన గుజరాత్ మరుసటి ఏడాదీ ఫైనల్‌కు దూసుకెళ్లింది. తొలిసారి కప్ అందించిన కెప్టెన్ హార్దిక్ పాండ్యా మరోసారి తన మ్యాజిక్ చేసినా జట్టుకు ట్రోఫీ మాత్రం దక్కలేదు. అంతలోనే ముంబై ఇండియన్స్ అతడిని కొనేసి.. కెప్టెన్సీ అప్పగించింది. ఆ పరిస్థితుల్లో గుజరాత్‌కు యువకెరటం శుభ్‌మన్ గిల్ పెద్ద దిక్కయ్యాడు.కెప్టెన్‌గా అనుభవం లేని గిల్ సారథ్యంలో గుజరాత్ 17వ సీజన్‌లో ఆశించిన స్థాయిలో ఆడలేదు. సీనియర్ పేసర్ మహ్మద్ షమీ లేకపోవడం.. ప్రధాన ఆటగాళ్లు సాహా, మిల్లర్, విజయ్ శంకర్‌లు విఫలమవ్వడం.. కెప్టెన్‌గా గిల్‌పై భారం పడడం.. ఇవన్నీ కలిసి గుజరాత్ ప్లే ఆఫ్స్ అవకాశాల్ని దెబ్బ తీశాయి. దాంతో, 18 వ సీజన్‌లో ట్రోఫీ లక్ష్యంగా గుజరాత్ వ్యూహాలు రచిస్తోంది. అందుకు తగ్గట్టే కోచింగ్ టీమ్‌ను బలోపేతం చేసుకుంటోంది.